# Mahatma Gandhi Jayanthi Celebrations at Dravidian University

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలు

తేది: 02.10.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు నూతన పరిపాలనా భవనం ఎదుటనున్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో గాంధీ గారు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమయ్యేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు మనమందరం కూడా భాగస్వామ్యం కావాలన్నారు. అదేవిధంగా గాంధీయన్ ఫిలాసఫీ అయిన అహింసా, సత్యశోధన అనే అంశాలు ఇప్పటికీ సమాజంలో ఆవశ్యకతను సంతరించుకున్నాయని అన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... గాంధీ వ్యక్తిత్వం చాలా ఉన్నతమైందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె గాంధీ గారి గురించి అరుదైన సంఘటనలను గుర్తుచేసుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి.. సమాజాభివృద్ధికి అవసరమైన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని అనవసరమైన విషయాలను త్యజించాలన్న గాంధీ గారి సందేశాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థినీ విద్యార్థులు గాంధీ గారిని స్ఫూర్తిగా తీసుకుని వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

దూరవిద్య సంచాలకులు డా.ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... గాంధీ గారు కలలుగన్న గ్రామ స్వరాజ్య వ్యవస్థ నెలకొల్పే దిశగా అడుగులు వేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం వర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్, దూరవిద్యా సంచాలకులు డా.ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఆచార్య జె.వి.సత్యవాణి, ఆచార్య అంబేద్కర్, డా.అంజయ్యలు మహాత్మా గాంధీ గురించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.పళణి వందన సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంజనీరింగ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ అధికారులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


National Service Scheme (NSS)
Mahatma Gandhi 150th Birth Anniversary
DRAVIDIAN UNIVERSITY KUPPAM


National Service Scheme (NSS)
Mahatma Gandhi 150th Birth Anniversary
DRAVIDIAN UNIVERSITY KUPPAM




National Service Scheme (NSS)
Mahatma Gandhi 150th Birth Anniversary
DRAVIDIAN UNIVERSITY KUPPAM
Campaign of "Work Based Learning"
Water conservation